క్లుప్తంగా

ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలి



భిక్కనూరు: ఉపాధి కూలీలకు డబ్బులు వారానికి ఒక్కసారి చెల్లించాలని పెద్దమల్లారెడ్డి ఎంపీటీసీ సభ్యుడు కోడూరి సాయగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పెద్దమల్లారెడ్డి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఉపాధి కూలీలకు పనికి తగ్గ కూలి రావడం లేదని, వెంటనే కూలి డబ్బులను పెంచాలని అన్నారు. పనులు జరిగే చోట కూలీలకు ఇబ్బందులు కలుగకుండా వసతులను ఏర్పాటు చేయాలని కోరారు.

'పది'లో 95.48 శాతం ఉత్తీర్ణత

తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండలంలో పదవ తరగతి పరీక్షల్లో 95.48శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి రామస్వామి తెలిపారు.మండలంలో 16 ఉన్నత పాఠశాలల్లో 487 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 465మంది విద్యార్థులు ఉత్తీర్ణ సాధించినట్లు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండొద్దు



ఎల్లారెడ్డి: విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్‌బాబు అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిలోని 33 కేవీ సబ్‌స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లోవోల్టేజి సమస్య లేకుండా చూడడంతో పాటు ఎక్కడైనా విద్యుత్‌కు సంబంధించి మరమ్మతులు వస్తే వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు. డీఈ గణేష్, ఏడీఈ తిరుపతిరెడ్డి, ఏఈ సత్యనారాయణ తదితరులున్నారు.

కుస్తీ పోటీలు



పెద్దకొడప్‌గల్(జుక్కల్): బేగంపూర్ గ్రామంలో బొరడి పోచమ్మ జాతర ఉత్సవాలలో భాగంగా బుధవారం గ్రామ పెద్దలు కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మల్లయోధులు కుస్తీలు పట్టారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి నగదు అందజేశారు.

వన నర్సరీ పరిశీలన



నిజాంసాగర్(జుక్కల్): అచ్చంపేట గ్రామ శివారులోని ఈజీఎస్ వన నర్సరీని బుధవారం ఎంపీడీవో గంగాధర్ పరిశీలించారు. వన నర్సరీలో చెట్ల మధ్యన ఉన్న పిచ్చిమొక్కలను తొలగించాలని కూలీలకు ఆయన సూచించారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి



నిజాంసాగర్(జుక్కల్): పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ కోరారు. బుధవారం మహమ్మద్‌నగర్ మండలంలోని సింగితం గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైతులు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. నాయకులు గంగారెడ్డి, వాజిద్ అలీ, లింగాల రాంచందర్, శ్రీధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

లింగంపేట పరిధిలో..



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటేయాలని ఉపాధి కూలీలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కోమట్‌పల్లి, పోతాయిపల్లి, లింగంపేట తదితర గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. మండల పార్టీ అధ్యక్షుడు రమేశ్, శ్రీకాంత్, ముదాం సాయిలు, రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలోని నూతన బీడీ కార్మిక సంఘం కార్యాలయం వద్ద..



తాడ్వాయిలో..



భిక్కనూరులో..



లింగారెడ్డిపేటలో.. భవన నిర్మాణ సంఘం నేతలు



ఎల్లారెడ్డిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



దోమకొండలో సీఐటీయూ ఆధ్వర్యంలో..

ఘనంగా మే డే వేడుకలు

జిల్లాలో మే డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్, మున్సిపల్, హమాలీ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్ర జెండాలను ఆవిష్కరించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను ఆదుకోవాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు చెల్లించేలా చూడాలని డిమాండ్ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



సదాశివనగర్‌లో..



విద్యుత్ శాఖ కార్యాలయంలో..



బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో



మాచారెడ్డిలో



జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లయ్ గోదాం వద్ద..



సీఐటీయూ ఆధ్వర్యంలో...



గాంధారిలో..



నెమ్లిలో..



మాగి గాయత్రి కర్మాగారం వద్ద..

కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

• మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి

బాన్సువాడ: కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మే డే పురస్కరించుకుని బాన్సువాడలో సీపీఐ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు సాధించుకున్న చట్టాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే వచ్చాయని అన్నారు. కార్మికుల కోసం ఇందిరమ్మ ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఇండియా కూటమిలో సీపీఐ భాగస్వామ్యం ఉందని, కలిసి ఎంపీ ఎన్నికల్లో పని చేయాలని సూచించారు. సీపీఐ నాయకులు దుబాస్ రాములు, సీపీఎం నాయకులు ఖలీల్, ఏఐటీయూసీ డివిజన్ నాయకులు శంకర్, కార్మికులు పాల్గొన్నారు.



జెండా ఎగరేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి

అంతంపల్లి గురడి రెడ్డి సంఘం కార్యవర్గం



భిక్కనూరు: అంతంపల్లి గ్రామ గురడి రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంట రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా చిట్టెడి రాకేష్‌రెడ్డి, కోశాధికారిగా వలకొండ లింబారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, తిరుపతిరెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.

పోలింగ్ బూత్‌లలో సౌకర్యాలు కల్పించాలి



పెద్దకొడప్‌గల్(జుక్కల్): పోలింగ్ బూత్‌లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యకాంత్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అంజని గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం పోచారం గ్రామంలో ప్రజల దాహార్తి కోసం ఏర్పాటు చేసిన మినీ వాటర్ ట్యాంక్‌ను పరిశీలించి క్రమం తప్పకుండా వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయించాలని సూచించారు.

రైతులను రాజుగా చూడటమే కాంగ్రెస్ లక్ష్యం

• తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు

కామారెడ్డి టౌన్: రాష్ట్రంలో రైతులను రాజులుగా చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలనతో మార్పు మొదలైందన్నారు. రైతుల కోసం పెట్టుబడి సాయం చేస్తామని, అలాగే రాష్ట్ర రైతు కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో పంటల బీమా పథకం ప్రారంభం కానుందని చెప్పారు. ధరణి పోర్టల్ ప్రక్షాళన చర్యలు చేపడుతామని, ధరణి ద్వారా రైతులు కోల్పోయిన భూములను కాపాడుతామని హామీ ఇచ్చారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సు ప్రకారం పంటలకు ఎంఎస్‌పీ నిర్ణయించిన రోజు దేశవ్యాప్తంగా రైతులు మంచి రోజులు వచ్చినట్టేనన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎంఎస్‌పీ నిర్ణయిస్తామన్నారు. రైతులను మోసగిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ.. మోదీ పాలనలో దేశం వికసిత భారత్ కాలేదని విమర్శించారు. జహీరాబాద్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపిస్తే కామారెడ్డికి తాగు,సాగు నీరు వస్తాయని తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్, పట్టణ యువజన అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీహరి రావు

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

• ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

రామారెడ్డి: జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగరేస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. బుధవారం సదాశివనగర్ మండలంలోని కుప్రియాల్, మర్కల్, తిర్మన్‌పల్లి, సదాశివనగర్ టౌన్, ధర్మారావుపేట, అమర్లబండ, మల్లుపేట్, పద్మాజీవాడి, కాల్వరల్, దగ్గి గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల మహిళలు మదన్‌మోహన్‌రావుకు నుదుట తిలకం దిద్ది బైక్ ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. ఎంపీ బీబీపాటిల్ పదేళ్లలో చేసిన అభివృద్ధి చెప్పలేకపోయారని మదన్‌మోహన్‌రావు విమర్శించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలి



నస్రుల్లాబాద్(బాన్సువాడ): ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని ఎంపీవో రాము అన్నారు. బుధవారం అంకోల్‌లో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వేసవి భత్యం పెరిగిందని రోజుకు 4–6 గంటలు పని చేస్తే పూర్తి స్థాయి కూలి పడుతుందని కూలీలకు అవగాహన కల్పించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని నీడ, నీరు, ప్రథమ చికిత్స కిట్టు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

ఇంటింటి ప్రచారం విజయవంతం చేయాలి



దోమకొండలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు



జలాల్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



తాడ్వాయి మండల కేంద్రంలో..



లింగంపేట: ప్రచారం చేస్తున్న నాయకులు

దోమకొండ: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నుంచి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో చేపట్టే ఇంటింటి ప్రచారం విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి అన్నారు. బుధవారం పార్టీ మండల నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు పాల్గొన్నారు.

జలాల్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండలంలోని జలాల్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకులు బుధవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సురేశ్ షెట్కార్‌ను గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, రాంచందర్, విఠల్‌రెడ్డి తదితరులున్నారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతో పాటు చందాపూర్, సంగోజివాడి, సంతాయిపేట్, ఎండ్రియాల్, క్రిష్ణాజివాడి, కరడ్‌పల్లితదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, శ్యాంరావు, సంజీవరెడ్డి, మేకలరాజు, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని కొర్పోల్, నాగారం తదితర గ్రామాల్లో బుధవారం గడప గడపకు వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, గుర్రం కిష్టయ్య, విఠల్‌రెడ్డి, పీర్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలోనూ అధికారం చేపట్టడం ఖాయం

బాన్సువాడ రూరల్: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అందరి అంచనాలను తలకిందులు చేస్తూ కేంద్రంలోనూ అధికారం చేపడుతుందని బాన్సువాడ మాజీ ఎంపీపీ భూనేకర్ ప్రకాష్ అన్నారు. బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

పిట్లం(జుక్కల్): పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంబిగే హన్మాండ్లు సమక్షంలో బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు అడ్వొకేట్ రాంరెడ్డి, ఇమ్రోజ్, మోయిన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



దేశాయిపేట్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న హన్మాండ్లు

ఆధ్యాత్మికం

భక్తిశ్రద్ధలతో సప్తాహం



బాన్సువాడ రూరల్: బుడిమి గ్రామ హనుమాన్ మందిరంలో ఏప్రిల్ 27న ప్రారంభమైన అఖండ హరినామ సప్తాహం అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. వార్కారీ మహరాజులు ఆలపిస్తున్న భజన సంకీర్తనలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. బుధవారం బాన్సువాడకు చెందిన మాణిక్ మహరాజ్ ఆధ్వర్యంలో కీర్తన, పూజ కార్యక్రమాలు కొనసాగించారు. ఈనెల 4న దిండి ఊరేగింపుతో సప్తాహం ముగుస్తుందని గ్రామ మాజీ సర్పంచ్ జిన్న నాందేవ్ అన్నారు.

ఉచిత యోగ వేసవి శిబిరం ప్రారంభం



చిన్నారులతో కార్మిక శాఖ సహాయ కమిషనర్



మాట్లాడుతున్న జైపాల్‌రెడ్డి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న వెటర్నరీ వైద్యులు అర్చన



క్యాంపులో పాల్గొన్న విద్యార్థులు

కామారెడ్డి అర్బన్: మన పూర్వీకులు వారసత్వంగా మనకిచ్చిన గొప్ప సంపద యోగా అని, విద్యార్థి దశ నుంచే యోగా నేర్పడం ద్వారా ఉత్తమమైన సమాజం తయారౌతుందని జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ కోటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక స్నేహపురి కాలనీలోని ఎస్ఎస్‌వై యోగా సెంటర్‌లో పిల్లలకు యోగా ఉచిత శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఆయనను యోగా అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెట్టిగాడి అంజయ్య, శిబిరం నిర్వాహకుడు యోగాచార్యులు లింగామూర్తి తదితరులు పాల్గొన్నారు. ఆసక్తిగల వారు 9441631943 నంబర్‌కు సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

అథ్లెటిక్స్ వేసవి ఉచిత శిక్షణ ప్రారంభం

కామారెడ్డి: క్రీడా యువజన శాఖ నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.జైపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక ఇందిరా గాంధీ స్టేడియంలో అథ్లెటిక్స్ నెల రోజుల వేసవి శిక్షణ శిబిరాన్ని జైపాల్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 8 వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు శిక్షణ ఇస్తారని, జిల్లాలోని 14 ఏళ్ల లోపు బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోచ్ శివాగౌడ్ సూచించారు. అసోసియేషన్ ప్రతినిధులు ఎస్.లింగం, పి.సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తమాలలో ..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): యువతీ, యువకులు వేసవిలో నిర్వహించే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మత్తమాల వెటర్నరీ ఆస్పత్రి వైద్యులు అర్చన అన్నారు. బుధవారం మత్తమాలలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హ్యాండ్‌బాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పీడీ సతీష్‌రెడ్డి తదితరులున్నారు.

సంస్కృతి సమ్మర్ క్యాంపు ప్రారంభం

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని సరస్వతి విద్యామందిర్ స్కూల్ ఆధ్వర్యంలో పాఠశాలలో సంస్కృతి సమ్మర్ క్యాంపును బుధవారం ప్రారంభించారు. కంటి వైద్యుడు డాక్టర్ విక్రమ్‌సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్యాంపు ప్రారంభించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు టీవీలు, సెల్‌ఫోన్‌లకు బానిసలు కాకుండా ఉండేందుకు ఈ క్యాంపును ప్రారంభించినట్లు స్కూల్ కమిటీ సభ్యులు నాగభూషణం, నగేష్, హరిస్మరణ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డిలు తెలిపారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు, భారతీయ కళలు, వేదిక్ మ్యాథ్స్ తదితర అంశాల్లో శిక్షణలు ఇస్తామని తెలిపారు.

సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలి



కామారెడ్డి: సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రావణ్ విద్యార్థులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ ద్వారా చాలా మంది సైబర్ మోసాలకు గురవుతున్నారని వివరించారు. గ్రాడ్యుయేట్స్, ఉద్యోగులు, యువత మోసాల బారినపడుతున్నారని చెప్పారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. అమ్మాయిలు ఆపదలో ఉంటే షీ టీంను ఆశ్రయించాలని ఎస్ఐ శ్రావణి తెలిపారు. కళాశాల చైర్మన్ గురువేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ అందజేత

మాచారెడ్డి: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితుడు రెడ్డిపేట స్వామి(మాచారెడ్డి)కి బుధవారం మాచారెడ్డి ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసినట్టు ఎస్సై తెలిపారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న వాళ్లు కంగారు పడకుండా తమకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.